కథా కౌముది

# ముత్యమంత

సూర్యకిరణ్ ఇంజమ్

ఉరుకు పరుగుల జీవితం.

పక్కవాడిని చూసి చూడనట్టు తప్పించుకునే ఉదయం.

పెద్ద శబ్దం.

మెరుపు లాంటి వెలుగు, రెండు సెకండ్ల లో మాయం.

కొద్దిగా పొగ.

ఎర్రని డబల్ డెక్కర్ బస్, నెంబర్ 30.

పై భాగం టాప్ లేచి ఎక్కడ పడిందో తెలియదు. కుడి పక్క వేలాడుతున్న బస్ రేకు, పక్కనే ఫుట్ పాత్ మీద ఉన్న నల్లని స్థంభం కు తగిలి కిర్రుమన్నది. బస్ లోపల ఉండాల్సిన బ్లూ సీట్స్ ఆనవాళ్ళు రోడ్డు మీద పడి గిల గిలాడుతున్నాయి.

శ్రీకర్ దూరం నుండి ఆ బస్ దగ్గరికి ఉరుక్కుంటూ ఆయాసపడుతూ వచ్చాడు. బస్ కింది భాగం లో పొగ చిక్కపడుతున్నది. బయట కొంచెం దూరం లో రెండు చోట్ల జనాల గుంపు, అందులో నొప్పి ఉన్నవాళ్ళు కొందరే. సమీరా బస్ లో ఉన్నదో, బయట ఆ గుంపు లో ఉందో తెలియని ఊగిసలాట. మెదడు స్థిమితం చేసుకుని బస్ లోకి వెళ్ళి సమీరా కోసం వెతుకులాట మొదలు.

"కమ్ ఔట్ మిస్టర్" తెల్ల చొక్కా, నల్ల టోపీ పెట్టుకున్న పోలీస్ ఆఫీసర్, శ్రీకర్ వైపు చూస్తూ బస్ బయట నుండి అరుస్తున్నది.

"డోంట్ టచ్ ఎనీథింగ్" ఆమె పక్కనున్న మరో ఆఫీసర్, తన చేతులతో సైగ చేస్తున్నాడు.

ఫైర్ ఇంజిన్స్ సౌండ్ దగ్గరగా, బిగ్గరగా వినపడుతున్నాయి. బస్ లో కొంతమంది పాసెంజర్స్ మొద్దుగా, వంకరగా చలించకుండ ఉన్నారు. సమీరా తన కోసం వేసుకుంటానన్న బ్లూ కలర్ టాప్ కోసం చూస్తున్నాడు. తన సెల్ ఫోన్ నుండి సమీరా కు కాల్ చేస్తే, నేరుగా వాయిస్ మెయిల్ కు వెళ్తుంది.

బస్ ఫ్లోర్ మీద రక్తపు మరకలు, కార్పెట్ మీద రెడ్ వైన్  పారబోసినట్టు గా ఉన్నాయి. యెల్లో పోల్ పక్కన గుండ్రంగా గా ఉన్నదాన్ని చేతిలోకి తీసుకుని చూసాడు. లాస్ట్ మంత్ సమీరా బర్తడే కి గిఫ్ట్ గా ఇచ్చిన బ్యాంగిల్. బంగారు కడియం కు వరుసగా దగ్గర గా ఉండాల్సిన ముత్యాలు, సగమే ఉన్నాయ్. దుమ్ము బాగా పట్టింది, శ్రీకర్ జీవితం మసక బారినట్టు గా.

సమీరా ని పెళ్ళి చేసుకుంటానని వాళ్ళ నాన్న ను ఈ రోజు కలిసి ఒప్పించాలి అనుకునే లోపు ఈ  ఘటన. తమ సంవత్సర ప్రేమలో ఎన్నో మురిపాలు పంచుకున్నారు. జీవిత భాగ్యస్వామ్యం లో సరిగమల కోసం కలలు కన్నారు.

"కమ్ విత్ అస్" ఆ ఇద్దరు పోలీస్ ఆఫీసర్స్ లోపలికి వచ్చి శ్రీకర్ భుజాలను కదిపారు. వాళ్ళతో పాటు బయటకు వస్తూ, సమీరా కోసం కుడి ఎడమల చూస్తూనే ఉన్నాడు. కళ్ళకు చూపుకు మధ్యలో అడ్డంగా ఉన్న నీటిపొరల్లో నుండి.

"డిడ్ యు గాట్ హర్ట్?"
"వాట్స్ యువర్ నేమ్?"
"వాట్ ఆర్ యు డూయింగ్ ఇన్సైడ్ ద బస్?"
"వై ఆర్ యు టాంపరింగ్ ద ఎవిడెన్స్?"
"కెన్ యు హియర్ అస్?"

ప్రశ్నల మీద ప్రశ్నలు, పోలీస్ ఆఫీసర్స్ ఎమిలీ, జాన్ ల నుండి. పోలీస్ వాన్ కు ఆనుకుని నిలబడే ఉన్నాడు శ్రీకర్.

"షో యువర్ ఐడి ప్లీజ్?" కుడి చెయ్యి తన బెల్ట్ మీద పెట్టుకుంటూ అడిగింది ఎమిలీ.

శ్రీకర్ తన పర్స్ కోసం చూస్తే కనపడలేదు "సారీ, ఐ డోంట్ హావ్ ఇట్. బట్.. మై.. సమీరా.." మాటలు సరిగ్గా రావడం లేదు, బస్ వైపు చూపిస్తూ ముందుకు కదలబోయాడు.

"డోంట్ మూవ్" జాన్ తన అరచెయ్యి శ్రీకర్ ఛాతి మీద పెట్టి గట్టిగా చెప్పాడు.

"ప్లీజ్, ఐ నీడ్ టు.. ఫైండ్.. సమీరా" శ్రీకర్ పక్కకు జరిగి ముందుకు వెళ్తుంటే, జాన్ తన కుడి కాలు అడ్డంగా ఉంచి, కళ్ళతో తీక్షణం గా చూసాడు.

"స్టే హియర్" ఎమిలీ పక్కకు తిరిగి, వాకీ-టాకీ లో మాట్లాడి "జాన్ , రేచల్ ఇస్ కమింగ్ ఇన్ ఎ మినిట్".

పోలీస్ కార్లు, అంబులెన్సులు ఎక్కడ పడితే అక్కడ, మాములు కార్లకు మధ్యలో, అడ్డంగా పార్క్ చేసి ఉన్నాయి. వాటి మీద ఫ్లాష్ లైట్స్ 'మేము ఉన్నాం' అని వెలుగుతూ గుర్తుచేస్తున్నాయ్. భారం గా వీస్తున్న గాలికి ఎరుపు తెలుపు కలిపిన బారియర్ టేప్స్ ఊగాలా వద్దా అన్నట్టు చూస్తున్నాయి. టేప్స్ కు అటు పోలీసుల సంఖ్య ఎక్కువ, ఇటు తక్కువ. సగం బస్ ను దూరం నుండి చూస్తున్న జనాల గుసగుసలు ఎక్కువ అవుతున్నాయ్.

"వేర్ డూ యు స్టే శ్రీకర్?" జాన్ పొజిషన్ తీసుకున్న ఎమిలీ అడిగింది.

"ప్లీజ్ లీవ్ మీ" శ్రీకర్ మాటలు కూడగట్టుకుని అభ్యర్ధించాడు.

జాన్ రేచల్ తో మాట్లాడి వచ్చి "వీ ఆర్ టేకింగ్ యు ఇన్ టూ కస్టడీ" బెల్ట్ పౌచ్ లో నుండి సంకెళ్ళు

తీసాడు.

ఎందుకు అన్నట్టుగా శ్రీకర్ చూసాడు.

"విల్ బి ఎక్స్ ప్లేన్డ్ ఏట్ ద స్టేషన్"

"దిస్ వే " శ్రీకర్ కు దారి చూపిస్తూ, పోలీస్ వాన్ పక్క డోర్ తెరిచింది ఎమిలీ. జాన్ ఇంకో పక్క నుండి వచ్చి శ్రీకర్ పక్కన కూర్చున్నాడు.

ఎమిలీ డ్రైవ్ చేస్తుంటే, శ్రీకర్, జాన్ వెనకాల కూర్చున్నారు. వాకీ–టాకీ రొద చేస్తున్నది. నల్లటి కిటికీ లో నుండి చెట్లు చిక్కగా కనబడుతున్నవి.
లండన్ నగరం ఫైర్ ఇంజిన్ల సైరెన్లతో మారు మోగుతున్నది. ఎత్తుయిన భవనాలు నిశ్శబ్దం గా చూస్తున్నాయి . పోలీస్ వాన్ ఆ ట్రాఫిక్ లో నెమ్మదిగా వెళ్తున్నది, శ్రీకర్ మదిలో సమీరా జ్ఞాపకాలు వేగంగా తిరుగుతున్నాయ్.

★★★

"దిస్ ఇస్ ఫ్లాట్ వైట్ అండ్ దిస్ ఇస్ బ్లాక్ కాఫీ" అని రెండు కప్పులు టేబుల్ మీద పెట్టి తుర్రుమని వెళ్లిపోయిందా పిల్ల. గ్లోబల్ కేఫ్, తమకిద్దరికి ఇష్టమైన చోటు. ఈ పిల్ల కొత్తగా పని లో చేరింది అనుకుంట, వాళ్ళకు 'హాయ్' చెప్పకుండా వెళ్ళింది.

"లేట్ గా వచ్చినందుకు సారీ" సమీరా తన మూతి ని ముందుకు నెట్టి గుండ్రంగా చుట్టింది.

"ఇది మొదటి సారి కాదనుకుంటా!" శ్రీకర్ తన కాఫీ కప్పుని దగ్గరికి తీసుకుంటూ సమీరా ని చూసాడు.

"ఓకే బాబా, మాఫ్ కరో" అని తన రెండు చెవుల చివరలు పట్టుకుంది.

ఈ కాఫీ షాప్ లో ముచ్చట్ల పోటీ పెడితే, వీరిద్దరే గెలిచే అవకాశం ఎక్కువ. గత ఎనిమిది నెలల్లో, ఈ మూల టేబుల్ వీళ్ళదే. వారానికి మూడు కాఫీలు, మూడు గంటల్లో. ఈ గోడలకు నిజంగా చెవులుంటే,

ఇప్పటికే చెవిటి మెషిన్ ఉంది ఉండేది.

"నీ ఐ లేషేష్ పెద్దగా ఉన్నాయ్ ఈ రోజు" శ్రీకర్ తన కళ్ళు పెద్దవి చేస్తూ అన్నాడు.

"బాగనే గుర్తుపట్టావ్" కళ్ళు రోల్ చేస్తూ, తన కాఫీ ని తాగింది.

"కిలో మీటర్ దూరం నుండి గుర్తు పట్టొచ్చు" సమీరా ని ఆటపట్టిస్తూ అన్నాడు.

"అచ్చా" సమీరా అందంగా నవ్వింది, సొట్ట బుగ్గలు లేకుండ. పన్ను మీద పన్ను మెరిసింది.

సమీరా కు 25 సంవత్సరాలు, ఎలక్ట్రానిక్స్ లో Ph D చేస్తున్నది. కోల ముఖం, మంచి వెలుగు. పోయెట్రీ క్లాస్ లో సంవత్సరం క్రితం పరిచయం. ఇద్దరిది హైదరాబాదే అని తెలిసాక, పరిచయం ప్రేమగా మారడానికి 24 కాఫీల సమయం పట్టింది.

"సునో, మా నాన్న రేపు మధ్యాహ్నం లండన్ వస్తున్నడు. ఎల్లుండి తన హోటల్ లాబీ లో కలుద్దమన్నడు" సమీరా తన కప్పు ను కింద పెడుతూ అన్నది.

"ఇంత సడన్ గా నా?" శ్రీకర్ తన చేతులను ఛాతి మీద అడ్డం గా మడత పెట్టాడు.

"జర్మనీ వెళ్ళి, తన బిజినెస్ పని చూస్కుని సీదా హైదరాబాద్ వెళ్తాడని అనుకున్న" తనకేం తెలియదు అన్నట్టుగా చూసింది.

"మన సంగతి చెప్పావు కదా?" మరోసారి కన్ఫర్మ్ చేసుకున్నాడు శ్రీకర్.

"హా. బట్ నిన్ను కలిసాకే అబ్బాజాన్ నిర్ణయం తీసుకుంటా అన్నడు" భరోసా ఇచ్చింది సమీరా.

శ్రీకర్ ఆలోచిస్తూ తన కాఫీ మొత్తం ఆత్రం గా తాగేసాడు.

శ్రీకర్ ఎం.యస్ పూర్తి చేసాడు.  జాబ్ ఆఫర్ కోసం నిరీక్షణ, ఇంటర్వ్యూ బాగానే చేసాడు. నెల రోజుల నుండి కంగారు పడుతున్నాడు. సమీరా నాన్న, జహంగీర్ ను కలిసే లోపు జాబ్ ఆఫర్ వస్తే, ఆ ధైర్యం వేరు. సమీరా మాత్రం ప్రశాంతంగా ఉంది.

★★★

"శ్రీకర్" జాన్ పిలుపుతో ప్రస్తుతం లోకి వచ్చాడు శ్రీకర్.

ఎమిలీ వాన్ ను మెయిన్ ఎంట్రన్స్ దగ్గర ఆపింది.

రస్సెల్  స్క్వేర్ పోలీస్ స్టేషన్. మూడు అంతస్థుల భవనం, కార్పొరేట్ ఆఫీస్ లాగా ఉంది.

రిసెప్షన్ దగ్గర శ్రీకర్ ను ఐడి వివరాలు అడిగాక, జాన్ ఎమిలీ చెరొక పక్కన నించున్నారు.

కస్టడీ ఆఫీసర్ శ్రీకర్ దగ్గరకు వచ్చి 'విలియం లాంగ్' అని
పరిచయం చేసుకున్నాడు. తన ఫైల్ లో ఉన్న స్టేట్మెంట్ చదివాడు "నువ్వు అన్నీ చెప్పాల్సిన అవసరం లేదు కానీ.." శ్రీకర్ హక్కుల గురించి వివరణ.

కస్టడీ రూమ్ పొడుగ్గా ఉంది. గోడకు ఆనించి ఒక చెక్క బల్ల, దానికి ఒక పక్కన రెండు కుర్చీలు ఇంకొక పక్క ఒక కుర్చీ ఉన్నాయ్. టేబుల్ మీద ఐపాడ్ లాంటిది, దానికి ముందు ఒక రికార్డర్. అది రెక్ట్ యాంగిల్ లో ఉండి రెండు చిన్న కొమ్ములతో బేబీ ఎలియన్ లాగా చూస్తున్నది.

శ్రీకర్ ని కుర్చీలో కూర్చో అనే ముందు "వీ నీడ్ టూ సెర్చ్ యు" అంటూ జాన్ ముందుకొచ్చాడు.

"ఐ ఫోన్, £21.50 క్యాష్, వన్ గోల్డ్ రింగ్ ప్లస్.. ఐ థింక్ పెర్ల్ బ్యాంగిల్" జాన్ పెద్దగా అంటూ, వాటిని ఒక వైట్ ఎన్వలేప్ లో వేసి బయటకు తీసుకువెళ్ళాడు.

"డు యు వాంట్ ఎ కప్ ఆఫ్ వాటర్?"  విలియం కూర్చో అన్నట్టుగా సైగ చేస్తూ, శ్రీకర్ ని అడిగాడు.
శ్రీకర్ తల అడ్డంగా ఊపాడు.

విలియం తన కుర్చీలో కూర్చుని, కళ్ళజోడు సరిచేసుకుంటూ ఫైల్ లో నుండి పేపర్ తీసి శ్రీకర్ ముందు ఉంచాడు "ప్లీజ్ గో త్రూ ఇట్".
అంతకముందు విలియం చదివిన స్టేట్మెంట్ అది.

నీనా, మరో ఆఫీసర్ వచ్చి, విలియం పక్కనున్న కుర్చీలో కూర్చుంది. "వీ ఆర్ రికార్డింగ్ దిస్ కన్వర్సేషన్" అని రికార్డర్ లో ఎరుపు రంగు బొట్టు ఉన్న సిల్వర్ బటన్ నొక్కింది.

"శ్రీకర్, టెల్ అబౌట్ యువర్ లాస్ట్ వన్ మంత్ యాక్టివిటీ?" విలియం ప్రశ్నించాడు.

"నాట్ మచ్" ముక్తసరి సమాధానం.

"డిడ్ యు మీట్ ఎనీవన్?"

"ఓన్లీ సమీరా"

నీనా తన ముందున్న ఫైల్ లో పేపర్ ఫోటో ని విలియం కు చూపించింది. విలియం తన గ్లాస్సెస్ ని కిందకి అని ఆ పేపర్ ని చదివి "హౌ డు యు నో రుస్తుమ్?" అన్నాడు.

శ్రీకర్ ఆలోచిస్తూ, తన కుర్చీలో నుండి ముందికి వంగి "హూ ఇస్ హీ?" అని తిరిగి ప్రశ్నించాడు.

విలియం ఊపిరి పెద్దగా తీసుకుని వదిలి, తల అడ్డంగా ఊపి "యు మెట్ హిమ్ ఆన్ ఫస్ట్ ఆఫ్ జులై. దిస్ మంత్ ఎట్ గ్లోబల్ కేఫ్" ఒక్కక్క పదాన్ని విడదీస్తూ అంటాడు.

శ్రీకర్ ఆ ఫోటో ని తలకిందలుగా చూసాడు. క్షణం ఆగి "రుస్తుమ్ ఇస్ మై సూఫీ టీచర్".

"టు కన్వెర్ట్ యువర్ సెల్ఫ్ ఇన్ టూ ఇస్లాం?" నీనా తన చేతిలో పెన్ను ను ఊపుతూ అడిగింది.

"ఆర్ యు డౌటింగ్ మీ?" సంకెళ్లు వేసిన తన చేతులను టేబుల్ మీద గట్టిగా పెడుతూ అడిగాడు.

"ప్లీజ్ ఆన్సర్ అస్. ఆర్ యు పార్ట్ ఆఫ్ ద బాంబ్ బ్లాస్ట్స్?"
విలియం తన కుర్చీలో వెనక్కి జరిగాడు.

ప్రశ్నర్ధకం గా చూసి, 'నో' అన్నట్టుగా తల అడ్డంగా ఊపాడు శ్రీకర్.

"వాట్ అబౌట్ సమీరా...
డిడ్ యు అబ్సర్వ్ ఎనీ అన్యూసువల్ రీసెంట్లీ?" నీనా తన చూపు డోర్ వైపు మారుస్తూ అడిగింది.

"ఆర్ యు ఔట్ ఆఫ్ యువర్ మైండ్?" శ్రీకర్ తన కోపాన్ని దిగమింగుతూ అడిగాడు.

డోర్ కున్న స్క్వేర్ గ్లాస్ అవతల జాన్ నుంచుని లోపలికి చూసాడు.

"వాచ్ యువర్ మౌత్ శ్రీకర్" ముందుకు వంగి, చూపుడు వేలు చూపిస్తూ అన్నాడు విలియం.

టక్ టక్ మని డోర్ మీద కొట్టాడు జాన్.
విలియం తన వేళ్ళను నుదిటి మీద పెట్టుకుని ఊపిరి పెద్దగా వదిలాడు.

"వాట్ డిడ్ యు డూ సిన్స్ యు కంప్లీటెడ్ ఎం.యస్?" శాంతంగా అడిగింది నీనా .

"సెర్చింగ్ ఫర్ జాబ్స్"

"హౌ లాంగ్ యు నో సమీరా?"

విలియం డోర్ వైపు చూసి తల నిలువుగా ఊపాడు.
జాన్ లోపలికి వచ్చి, పేపర్ స్లిప్ ను విలియం కు ఇచ్చాడు. విలియం చదివి నీనా కు చూపించాడు. నీనా

తన పెన్ను ని టేబుల్ మీద చిన్నగా కొడుతూ, వంగి విలియం తో గుసగుసలాడింది.

"వీ విల్ బి బ్యాక్ ఇన్ టూ మినిట్స్" విలియం లేచి జాన్ తో కలిసి బయటికి వెళ్ళాడు. నీనా వాళ్ళ వెనకాలే వెళ్ళింది. డోర్ శబ్దం చేస్తూ గట్టిగా పడింది. విలియం సగం తాగని టీ కప్ వైపు చూసాడు శ్రీకర్. పాలిపోయిన ఐస్ క్రీం లా ఉంది. శ్రీకర్ కు ఇరానీ ఛాయ్ గుర్తుకు వచ్చింది.

★★★

"నువ్వు ముస్లిం అయి ఉండి ఇరానీ ఛాయ్ తాగవా?" శ్రీకర్ ఆశ్చర్యం గా అన్నాడు సమీరా తో.

"చర్చ్ కి వెళ్ళే వాళ్లంతా రెడ్ వైన్ తాగరు మిస్టర్" సమీరా నొక్కి చెప్తూ "నువ్వు ఫోన్ లో ఉన్నావ్ కాబట్టి బ్రతికిపోయావ్" అంటుంది.

"రేపు యూనివర్సిటీ కి వెళ్తున్నావా?"

"కలుద్దామా?"

"టైమ్ పది అయ్యింది, నిద్ర రావడం లేదా?" శ్రీకర్ తనకు నిద్ర వస్తుందని చెప్పాడు.

"అందుకేగా నీకు ఫోన్ చేసింది. ఒక షాయరీ చదువు".

"ఈ మధ్య నేనేం రాయలేదు!" శ్రీకర్ ఆవలిస్తూ అన్నాడు.

"నీకు బాగా ఇష్టమైనది చెప్పు"

శ్రీకర్ తన బెడ్ పక్కన ఉన్న టేబుల్ మీద పుస్తకం తెరిచి
"ఐ క్యారీ యువర్ హార్ట్ విత్ మీ.." ఇ ఇ కమ్మింగ్స్ రాసిన పోయెమ్ చదివాడు. పూర్తిగా చదివే లోపు అవతల నుండి సన్నని గురక.

★★★

మెటల్ డోర్ తెరిచినట్టు మళ్ళీ శబ్దం అవుతుంది. ఈసారి విలియం ఒక్కడే లోపలికి వచ్చాడు.

"వీ ఆర్ రియల్లీ సారీ శ్రీకర్ ఫర్ ఎక్యూజింగ్ యు"

"నెవెర్ మైండ్. డిడ్ యు ఫైండ్ సమీరా?" శ్రీకర్ నుదిటి మీద అడ్డ గీతలు ఎక్కువ అయ్యాయి.

విలియం శ్రీకర్ ఎన్వలోప్ ను టేబుల్ మీద పెడ్తూ తన టీ కప్పు ని తీసుకున్నాడు.

"వేర్ ఇస్ షీ ?" శ్రీకర్ తన కుర్చీలో నుండి లేస్తూ అడిగాడు.

విలియం తన జేబులో నుండి ఒక కీ తీసి, శ్రీకర్ చేతులకున్న బేడీలు తీసాడు "ప్లీజ్ టేక్ యువర్ థింగ్స్".

టేబుల్ మీద ఎన్వలోప్ పక్కన, జాన్ ఇచ్చిన పేపర్ స్లిప్ మీద 'క్లీన్' అని రాసి ఉంది.

శ్రీకర్ గాలి గట్టిగా పీల్చుకుని , ఎన్వలోప్ లో ఉన్న వస్తువులు ఒక్కకటి తన పాకెట్స్ లో పెట్టుకున్నాడు, ముత్యాల బ్యాంగిల్ ను చేతిలో గట్టిగా పట్టుకున్నాడు.

"నో ఫరదర్ యాక్షన్" అని విలియం అంటుంటే, నీనా వచ్చి "ఐ యామ్ సారీ టు సే దట్.. సమీరా.."

శ్రీకర్ నీనా వైపు ఆపేక్ష తో చూసి "అండ్..?"

నీనా శ్రీకర్ దగ్గరకు వచ్చి, చెయ్యి పట్టుకుని "..షీ ఇస్ ఏట్ సెయింట్ మేరీస్ హాస్పిటల్"

శ్రీకర్ అయోమయ స్థితి లో నుండి బయటకు వచ్చి, నీనా కు హగ్ ఇస్తూ "థాంక్ యు" చెప్పాడు.

శ్రీకర్ గుండె లోపలి ఆనందం కెరటమై ఎగసి కళ్ళల్లోకి వచ్చింది.

విలియం తన ఫైల్ సర్దుతూ "జాన్ విల్ డ్రాప్ యు ఏట్ ద హాస్పిటల్" అంటాడు.

శ్రీకర్ 'జాన్' అంటూ పిలుస్తూ సంతోషంతో అరుస్తూ బయటికి పరిగెత్తాడు.

COMMENTS